**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : జనవరి 2, 2017.

## 2013 భూసేకరణ చట్టానికి తూట్లు పొడిచే ప్రయత్నాల్ని త్రిప్పికొట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టానికి కీలకమైన సవరణలతో ఆ చట్టం స్ఫూర్తిని నీరుగార్చే చర్యలకు పూనుకొంటోంది. ఆ మేరకు క్యాబినెట్ తీర్మానించినట్లు వార్తలు వచ్చాయి. ఇది రైతాంగం వ్యతిరేక చర్య. 2013 చట్టానికి పార్లమెంటులో రెండుసార్లు సవరణలు తెచ్చి నీరుగార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రతిపక్షాలు ప్రతిఘటిస్తే కేంద్రం తోక ముడిచింది. ఇప్పుడు దాన్నే దొడ్డిదారిన అమలు చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఖండిస్తోంది.

చట్టంలో కీలకమైన సామాజిక ప్రభావ అధ్యయనం, రైతుల ఆమోదం లాంటి షరతులను తొలగిస్తూ రైతుల నుండి భూముల్ని బలవంతంగా గుంజుకోవడానికి అవకాశం కలిగించే ప్రతిపాదనలు ఇందులో వున్నట్లు వార్తలొచ్చాయి. ప్రజా ప్రయోజన ప్రాజెక్టులు అని ప్రయివేటు కార్పొరేట్ కంపెనీలకు కూడా తేలిగ్గా భూములు కట్టబెట్టే దుష్ట పన్నాగమే ఇది. లక్షలాది ఎకరాలు కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం ఇప్పటికే రాష్ట్రంలో జరుగుతోంది. బ్రిటీష్ కాలం నాటి భూసేకరణ విధానాలు రైతాంగం ప్రయోజనాలు దెబ్బదీస్తున్నాయని దేశ వ్యాపితంగా రైతుల ఆందోళన అనంతరం 2013 చట్టం చేయబడింది. అటువంటి 2013 చట్ట లక్ష్యాల్ని నీరుగార్చాలని చూడడం గర్హనీయం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ చర్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. పోరాడి సాధించుకున్న చట్టానికి తూట్లుపొడిచే రాష్ట్ర ప్రభుత్వ చర్యలను త్రిప్పికొట్టాలని రైతాంగానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) విజ్ఞప్తి చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి